# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## తాండూరు డీఎల్పీవో శంకర్ నాయక్



మారేపల్లి గ్రామంలో వన నర్సరీని పరిశీలిస్తున్న తాండూరు డీఎల్పీవో శంకర్ నాయక్

పెద్దేముల్, డిసెంబర్ 19 : గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని తాండూరు డీఎల్పీవో శంకర్ నాయక్ ఆదేశించారు. మంగళవారం పారిశుధ్య పనుల స్పెషల్ డ్రైవ్‌లో చివరి రోజులో భాగంగా మండల పరిధిలోని మన్సాన్ పల్లి, మంబాపూర్, జనగాం, మారేపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను, వన నర్సరీలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగుకాల్వలు,అంతర్గతరోడ్లను, అక్కడక్కడ గ్రామాల్లో పేరుకుపోయిన కలుపుమొక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు తాగునీటి ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్‌ను వేయాలని సూచించారు. అలాగే దోమల మందును పిచికారీ చేయించాలని సూచించారు.తాగునీటి పైప్‌లైన్‌లు లీకేజీలు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులదేనన్నారు. విధుల్లో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి ఎంపీవో రమేశ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు నర్సింహారెడ్డి, మల్లి ఖార్జున్, సంజీవ్, సుజిత్, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## వణికిస్తున్న చలి..



బొంరాస్‌పేట, డిసెంబర్ 19 : గత నాలుగు రోజులుగా జిల్లా ప్రజలను చలిపులి వణికిస్తుంది. సాధారణ ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ లేకపోవడంతో పాటు చలి తీవ్రత కూడా బాగానే ఉంటుంది. రాత్రి సమయాలలో చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది. సాయంత్రం ఏడు గంటలు అయిందంటే చాలా ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. వెచ్చదనం కోసం ఉన్ని స్వెట్టర్లు వేసుకుని, చలి మంటలు వేసుకుని చలి నుంచి కాపాడుకుంటున్నారు. గ్రామాల్లో ఉదయం ఎక్కడ చూసినా చలి మంటలు కాచుకునే దృశ్యాలు కనబడుతున్నాయి. చలి తీవ్రత కారణంగా చిన్న పిల్లలు, వృద్ధులు తగిన జాగ్రతలు తీసుకో వాలని వైద్యులు సూచిస్తున్నారు.

## సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

దోమ, డిసెంబర్ 19 : గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎంపీపీ అనసూయ, జడ్పీటీసీ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా జడ్పీటీసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఆయా శాఖలకు సంబంధించిన అంశాలు, అభివృద్ధి పనులు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ మల్లేశం, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, వివిద గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో జయరాం, తహసీల్దార్ పురుషోత్తం, ఏవో ప్రభాకర్‌రావు, ఏపీవో దస్తయ్య,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వికారాబాద్, డిసెంబర్ 19 : స్థానిక సంస్థల బలోపేతంపై మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశానికి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని తద్వారా అన్ని రంగాల్లో పల్లెలు, పట్టణాలు, అభివృద్ధి చెందుతాయన్నారు. సమావేశంలో వివిధ మున్సిపాలిటీల చైర్మన్లు, చైర్ పర్సన్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన



కొడంగల్, డిసెంబర్ 19: చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. మంగళవారం ప్రథమశ్రేణి న్యాయమూర్తి శ్రీరామ్ ఆదేశాల మేరకు మండలంలోని హస్నాబాద్, పర్సాపూర్ గ్రామాల్లోని పాఠశాలల్లో న్యాయవిజ్ఞాన వేదిక ద్వారా విద్యార్థులకు చట్టాలపై న్యాయవాదులు అవగాహన కల్పించారు. . ఈ కార్యక్రమంలో న్యాయవాది రమేశ్, పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజద్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తొలి మేయర్ కృష్ణస్వామికి నివాళులు



కృష్ణస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, డిసెంబర్ 19 : హైదరాబాద్ తొలి మేయర్ కృష్ణస్వామి ముదిరాజ్ 56వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పరిగిలోని ఆయన విగ్రహానికి పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు దోమ రాంచంద్రయ్య, మాణిక్యం, నాగేశ్వర్, బాబు, శ్రీశైలం, హరినారాయణ, చంద్రమోహన్, బందయ్య, రమేశ్ పాల్గొన్నారు

**దోమ:** స్వాతంత్ర్య సమర యోధుడు ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకుడు, హైదరాబాద్ మొదటి మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి సందర్భంగా దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో ఆయన చిత్రపటానికి ముదిరాజ్ యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దోమ మండల బీసీ సంక్షేమ సం ఘం అధ్యక్షుడు మేకల గోవర్ధన్ ముదిరాజ్, నర్సింహులు, వెంకటేశ్, ఆనం ద్, వెంకట్‌రాములు, జోగు ఎల్లప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.



దౌల్తాబాద్, డిసెంబర్ 19: సమయానికి బస్సులు నడపాలని దౌల్తాబాద్ మం డలంలోని హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పై మంగళ వా రం విద్యార్థులు బైఠాయించారు. కొడంగల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆర్టీసీ డీపో మేనేజర్ తో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలుపడంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు.

## ఉపాధిహామీ సామాజిక తనిఖీ



ఉపాధి హామీలో సామాజిక తనిఖీ చేస్తున్న అధికారులు

దోమ/కుల్కచర్ల 19 :మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో నిధుల దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసకుంటామని అడిషనల్ పీడి స్టీవెన్ నీల్, ఏపీడి సరళ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల పరిధిలోని 25 గ్రామాల్లో జరిగిన పనులకు సంబంధించిన తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి ప్రతి పనికి సక్రమమైన నిధులు చేరేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో కరీమ్, ఏపీవో వెంకటేశ్, ఈసీ చంద్రశేఖర్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



మంత్రి కొండా సురేఖతో డీడీఎస్ఎస్ సభ్యులు

కొడంగల్, డిసెంబర్ 19: ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న దూపదీప నైవేద్య సమితి సభ్యుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి కొండాసురేఖను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీడీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు లోకుర్తి జయతీర్థాచారి మా ట్లాడుతూ ఉద్యోగభద్రత, అర్చకులకు హెల్త్‌కార్డులు, డబుల్ బెడ్ రూం లేదా ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, గుర్తింపు కార్డులు, పెద్ద దేవాలయాల్లో ఉచిత దర్శనం, గౌరవ వేతనం బ్యాంకు ఖాతాలో జమ అయ్యేలా తదితర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## ఘనంగా అయప్పస్వామి పడిపూజ



స్వామివారికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

మోమిన్‌పేట, డిసెంబర్ 19 : మోమిన్‌పేట మండలం ఎన్కతల గ్రామంలోని శంకర్‌భారత్ మహారాజ్ ఆశ్రమ ఆవరణలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప మాలాదారులు నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో మణికంఠ స్వామికి అభిషేకాలు, మంగళహారతులు, నైవేద్యాలతో పూజలు చేశారు. వికారాబాద్ మాజీ ఎమ్మె ల్యే ఆనంద్ హాజరై స్వామి వారికి పూజలు చేశారు. వారి వెంట పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



కేంద్ర పథకాలపై అవగాహన కల్పిస్తున్న బ్యాంకు అధికారులు

పరిగి, డిసెంబర్ 19: వికసిత్ భారత్ మోడీ గ్యారెంటీ వాహనం ద్వారా బ్యాంకు అధికారులు మంగళవారం పరిగి మండలం గోవిందాపూర్ గ్రామంలో కేంద్రం అమలుచేస్తున్న పలు పథకాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని వారు సూచించారు. వివిధ పథకాల ద్వారా కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తు న్నదన్నారు ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం రాంబాబు, మండల వ్యవసా యాధికారి ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌బీఐ ఏడీబీ బ్రాంచ్ మేనేజర్ అనుప్రభ పాల్గొన్నారు

## మర్పల్లి ఏపీఎంగా మధుకర్ బాధ్యతల స్వీకరణ



మర్పల్లి, డిసెంబర్ 19: మర్పల్లి మండల ఏపీఎంగా మధుకర్ మంగళవారం మహిళ సమాఖ్య భవనంలో బాధ్యతలు స్వీకరించారు. మర్పల్లిలో ఇన్‌చార్జి ఏపీఎంగా పోచయ్య పని చేస్తుండగా మోమిన్‌పేట్‌లో ఏపీఎంగా పని చేస్తున్న మధుకర్ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు మహిళ సంఘాలకు వివరిస్తూ, అభివృద్ధికి కృషి చేస్తామని మధుకర్ పేర్కొన్నారు